బొగ్గు ఉత్పత్తి లక్ష్యం పూర్తి

కొత్తగూడెం సింగరేణి, మార్చి 31: సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించింది. మార్చి 30 వరకు 99.99 శాతం ఉత్పత్తి జరిగింది. మార్చి 31వ తేదీన జరిగే ఉత్పత్తిని కూడా కలిపితే సంపూర్ణమవుతుందని అధికారులు ప్రకటించారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలు

ఏరియా	టార్గెట్	సాధించిన బొగ్గు ఉత్పత్తి	శాతం
కొత్తగూడెం	129,50,000	137,42,350	106
ఇల్లెందు	39,78,000	43,53,246	109
మణుగూరు	119,50,000	126,57,684	106
బెల్లంపల్లి	36,50,000	37,44,964	103
మందమర్రి	46,10,000	41,83,624	91
శ్రీరాంపూర్	66,40,000	58,99,478	89
ఆర్జీ1	43,80,000	44,84,403	102
ఆర్జీ2	96,50,000	98,18,119	102
ఆర్జీ3	55,00,000	58,94,614	102
అడ్రియాలా	17,30,000	14,61,498	84
భూపాలపల్లి	49,40,000	35,73,276	72
మొత్తం	699,78,000	698,13,256	100

కొత్తగూడెం ఏరియా.. సరికొత్త రికార్డ్

రామవరం, మార్చి 31: సింగరేణి కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు రవాణా చేసి సరికొత్త రికార్డును నెలకొల్పింది. 30.3.2023 నాటికి ఏరియా ఒక్క రోజులోనే 69,719 టన్నుల బొగ్గు రవాణా చేసి చరిత్ర సృష్టించింది. గత ఏడాది జనవరి 20న 60,901 టన్నుల బొగ్గును రవాణా చేసి రికార్డును నెలకొల్పింది. అంటే.. తన రికార్డును తానే అధిగమించింది. ఈ విజయానికి కారకులైన ఉద్యోగులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులకు ఏరియా జీఎం శాలెంరాజు అభినందనలు తెలిపారు.

సింగరేణి సీఎండీ దృష్టి సారించాలి

మాట్లాడుతున్న నరసింహారావు

టేకులపల్లి, మార్చి 31 : కేవోసీ ప్రభావిత ప్రాంతాల లారీలు, టిప్పర్ల సమస్యలపై సింగరేణి సీఎండీ దృష్టి సారించాలని కోయగూడెం గని లారీలు, టిప్పర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ నరసింహారావు అన్నారు. ఆదివారం మండలంలోని ఎమ్మెల్యే కోరం కనకయ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఓనర్లు, డ్రైవర్ల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మౌలన, వెంకట్, చిట్టిబాబు, రామారావు, లక్కినేని శ్యామ్ బాబు, సురేశ్, శ్రీను, బాలు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ టీచర్స్‌కు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

భద్రాచలం, మార్చి 31: ఇన్ సర్వీస్ టీచర్స్‌కు ప్రత్యేక టెట్ నిర్వహించాలని, టీచర్స్‌లో టెట్‌పై ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బుటారి రాజు అన్నారు. ఆదివారం యూటీఎఫ్ కార్యాలయంలో ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్ అధ్యక్షతన యూటీఎఫ్ నాయకుడు అప్పారి వెంకటస్వామి నాయుడు వర్ధంతి సభను జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి సంఘానికి, ఉపాధ్యాయులకు చేసిన సేవలను గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు బీ మురళీమోహన్, పీ లక్ష్మీనారాయణ, సీహెచ్ అనీల్‌కుమార్, ఏ వెంకటేశ్వర్లు, ఎస్ విజయ్‌కుమార్, జే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ భవన నిర్మాణం పూర్తిచేస్తాం

మాట్లాడుతున్న ఆదివాసీ జేఏసీ నాయకులు

అశ్వాపురం, మార్చి 31: అశ్వాపురం ఆదివాసీ భవన నిర్మాణాన్ని పూర్తిచేసి చూపిస్తామని ఆదివాసీ జేఏసీ అధ్యక్షులు కుంజా రామారావు అన్నారు. ఆదివారం అశ్వాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ చట్టాలకు భద్రత చేపట్టాలని జాతిమనుగడను అభివృద్ధి, సంస్కృతి సంప్రదాయాలకు అశ్వాపురం ఆదివాసీ జాక్ కమిటీ జిల్లాలో ఆదివాసీలకు ఆదర్శప్రాయం కావాలన్నారు. ఈ నెల 6న ఆదివాసీ జేఏసీ నూతన కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షుడు పొడియం అనిల్, తుడుందెబ్బ నాయకులు తంగెళ్ల భద్రయ్య, బీ వెంకటేశ్వర్లు, కుంజా రామారావు, బట్టా సత్యనారాయణ, బీజేపీ నాయకులు పొడియం బాలరాజు, కుంజా, అనిల్, తోకల చంద్రశేఖర్, నరేశ్, నర్సింహారావు, శ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన గాయత్రి

దుమ్ముగూడెం, మార్చి 31: జనవరి 2024లో జరిగిన నవోదయ ప్రవేశపరీక్షలో మండలంలోని చిన్నన్నలబల్లి గ్రామానికి చెందిన పూనెం వెంకటేశ్వరరావు, వెంకట కల్యాణిల కుమార్తె పూనెం గాయత్రి సత్తా చాటి సీటు సాధించింది. మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని కిడ్స్ క్యాప్టివేషన్ పాఠశాలలో గాయత్రి శిక్షణ తీసుకుందని కిడ్స్ క్యాప్టివేషన్ ప్రిన్సిపల్ మజ్జి శ్రీనివాసరెడ్డి, అధ్యాపకురాలు వేముల నాగకావ్య ఆదివారం తెలిపారు. గాయత్రిని పలువురు అభినందించారు.

రిటైర్డ్ ఏఎస్సైకి సన్మానం

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

కొత్తగూడెం క్రైం, మార్చి 31: కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై ప్రసాద్‌కు ఉద్యోగ విరమణ చేశారు. స్థానిక పీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆయనను పోలీస్ అధికారులు, సిబ్బంది ఆదివారం సన్మానించారు. ప్రసాద్ శేష జీవితం సుఖవంతంగా సాగాలని ముఖ్య అతిథి, ఎస్సీ రోహిత్ రాజు ఆకాంక్షించారు. కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, వెంకటేశ్వర్లు, ఎం.కరుణాకర్, కాగితోజు శివప్రాద్, ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్సై కొండపర్తి నరేష్, చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కరుణామయుడా... పునరుత్థానుడా...

ఇల్లెందురూరల్: సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు,

అశ్వాపురంలో..

కొత్తగూడెం టౌన్, మార్చి 31: జిల్లాలో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాత్రి నుంచే క్రీస్తు పునరాగమన వేడుకల్లో పాల్గొనేందుకు క్రైస్తవులు భారీ సంఖ్యలో చర్చిలకు వెళ్లారు. గుడ్ ఫ్రైడే రోజున మరణించిన ఏసు ప్రభు... మూడో రోజున మళ్లీ పుట్టాడని క్రైస్తవులు నమ్ముతారు. ఆయన పునరుద్ధానాన్ని ఆహ్వానిస్తూ, ఆనందాన్ని ఆస్వాదిస్తూ ఈస్టర్ జరుపుకుంటారు. ఏసు ప్రభు రాకను ఆహ్వానిస్తూ కొవ్వొత్తులతో ప్రార్థనలు చేశారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని సీఎస్ఐ సెయింట్ ఆండ్రూస్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వందల సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. సీఎస్ఐ డోర్నకల్ బిషప్ పద్మారావు క్రీస్తు సందేశాన్ని వినిపించారు.

అశ్వారావుపేటలో...

అశ్వారావుపేట రూరల్, మార్చి 31 : మండలంలోని క్రైస్తవ సోదరులు ఈస్టర్ వేడుకలను జరుపుకున్నారు. అల్లిగూడెం, నాగులగుంపు, రామన్నగూడెం, దిబ్బగూడెం గ్రామాల్లో సీయోన్ మినిస్ట్రీస్ చర్చిల్లో తెల్లవారుజాము నుంచి పాస్టర్ సీయోన్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రాందాసు, నెహిమియా ప్రభుదాసు, జైపాల్, నారం కిషోర్, రమేశ్, సుధాకర్, దివ్య

కొత్తగూడెం టౌన్: సెయింట్ ఆండ్రూస్ సీఎస్ఐ చర్చిలో మాట్లాడుతున్న డోర్నకల్ బిషప్ పద్మారావు

జ్యోతి, రాణి, ఇస్టేర్, సువార్త కుమారి, సాలేమ్ క్రీస్తుదాసు, డేవిడ్, నిత్యసంతోషిణి, క్రైస్తవులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో...

టేకులపల్లి, మార్చి 31 : హింస ద్వేషాలు మరణాన్ని ఇస్తాయి, ప్రేమా క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయి అని నిరూపించడానికే సమాధి నుంచి సజీవుడై క్రీస్తుయేసు తిరిగి వచ్చాడు అని సులానగర్ ఆర్‌సీఎం చర్చ్ పాస్టర్ తూంపాటి అగస్టీన్ అన్నారు. కార్యక్రమంలో కోయగూడెం, సులానగర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, మాలపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అశ్వాపురంలో...

అశ్వాపురం, మార్చి 31: ఏసుక్రీస్తు పునరుద్ధాన దినాన్ని పురస్కరించుకుని ఈస్టర్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ఆదివారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మల్లెలమడుగు జోహెవాషమ్మా ప్రార్థనా మందిరంలో ఈస్టర్ వేడుకల్లో బ్రదర్ ఇజ్రాయెల్, బ్రదర్ జోనాతాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘ సభ్యులు వెస్లీ, మోషే, దాసు, విజయ్, బలరామ్, కోట్యానాయక్ పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో...

ఇల్లెందు రూరల్, మార్చి 31 : ఏసుప్రభువు చూపించిన ప్రేమ, శాంతి మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని సీఎస్ఐ చర్చీ చైర్మన్, పాస్టర్ ప్రాంక్లిన్ అన్నారు. ఆదివారం మండలంలో ఈస్టర్(పునరుత్థాన) పండుగను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు కుటుంబ సమేతంగా చర్చీలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసు నామస్మరణలో 41 రోజులు ఉపవాస దీక్షలు చేపట్టి నేటితో ఉపవాసాన్ని ముగించడంతోపాటు సర్వమానవాళి శాంతి, ప్రేమతో ఉండాలని ఆకాంక్షించడం పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు నిట్టా సుధాకర్, కమిటీ అధ్యక్షులు తోకల యేసురత్నం, కంచి జయరాజు, కమిటీసభ్యులు, స్త్రీల మైత్రి సభ్యులు పాల్గొన్నారు.

టేకులపల్లి:పాస్కా కొవ్వొత్తితో ఫాదర్ అగస్టీన్

అశ్వారావుపేట రూరల్‌లో..

నేడు విద్యుత్ సరఫరాకు నిలిపివేత

కొత్తగూడెం టౌన్, మార్చి 31: నియోజకవవర్గంలోని సుజాతనగర్ 11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టనున్న కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు.

బాలవెలుగు విద్యార్థులకు సహపంక్తి భోజనం

మణుగూరుటౌన్, మార్చి 31: మండల కేంద్రంలోని ముత్యాలమ్మనగర్ పంచాయతీ సంతోశనగర్‌లోని బాలవెలుగు (శ్రీవిద్యాభ్యాస) పాఠశాలలో ఆదివారం సింగరేణి ఉద్యోగి బీ శ్రీనివాస్-లక్ష్మీప్రసన్న దంపతుల కుమార్తె షణ్ముఖప్రియ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజనాలు చేశారు. పాఠశాల నిర్వాహకులు బీ జగన్మోహన్‌రెడ్డి, సేవాసమితి సభ్యులు మంగీలాల్, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు దుర్గాదేవి, పీ శివదుర్గ, అర్జున్, గౌతమ్, నవ్యదేవి పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు నిర్వహించాలి

మణుగూరుటౌన్, మార్చి 31: పట్టణంలోని పలు వీధుల్లో పారిశుధ్య పనులు నిర్వహించకపోవడంతో చెత్తా, చెదారం పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెంది రోగాల భారినపడుతున్నామని, ప్రతిరోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారంలో ఒక్కసారి కూడా చెత్తవాహనం రావడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పారిశుధ్య పనులపై దృష్టిపెట్టాలని కోరారు.

సమాజాభివృద్ధిలో గురువు పాత్ర కీలకం

కోండ్రు వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న జడ్పీటీసీ శ్రీలత, గ్రామస్తులు

బూర్గంపహాడ్, మార్చి 31: సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, సమాజాభివృద్ధిలో గురువులదే కీలక పాత్ర అని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. ఆదివారం మండలంలోని మోరంపల్లిబంజర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కోండ్రు వెంకటేశ్వర్లు పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. హెచ్ఎంగా వెంకటేశ్వర్లు అందించిన సేవలు మరువలేనివని, పదవీవిరమణ పొందినా సమాజ సేవకు ఆయన కృషిచేయాలన్నారు. అనంతరం కోండ్రు వెంకటేశ్వర్లు దంపతులకు శాలువా కప్పి మెమోంటోతో సత్కరించారు. బీఆర్ఎస్ నాయకులు మేడగం లక్ష్మీనారాయణరెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, మూల వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి బాలనారాయణరెడ్డి, నేస్తం ట్రస్టు సభ్యులు సంకా సురేశ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏప్రిల్ లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష ఎన్నికలు

మాట్లాడుతున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్

భద్రాచలం, మార్చి 31: జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన జిల్లా అధ్యక్ష ఎన్నికలు ఈ నెలలో నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జీయర్ మఠంలో జరిగిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ 4వ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లా, మండల, పట్టణ, నూతన, మాజీ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులను దుశ్శాలువా, భద్రాద్రి రామయ్య ప్రతిమలను అందజేశారు. జిల్లా మహాసభ మహిళా విభాగ్ యువజన సంఘం సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోశాధికారి పల్లెర్ల చంద్రశేఖర్, చింతల వినోద్, యశోద రాంబాబు, ప్రథమ ఉపాధ్యక్షుడు చారుగుళ్ల వెంకట నాగభూషణం, మహిళ విభాగం అధ్యక్ష, కార్యదర్శి పెండ్యాల రోజా లక్ష్మి, మిర్యాల నాగ శ్రీలత, చారుగుళ్ల పుష్పావతి పాల్గొన్నారు.

రమేశ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దమ్మపేట, మార్చి 31: బీఆర్ఎస్ దమ్మపేట మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేశ్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు, సీపీఎం నాయకులు వేర్వేరుగా పరామర్శించారు. రమేశ్ తండ్రి వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో తమ సంతాపాన్ని తెలిపారు. బొమ్మెర రామూర్తి, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేంద్ర, లింగబోయిన సతీశ్, ఇనపనూరి శివాజి, కాసాని చంద్రమోహన్, మాటూరి మోహన్, కలపాల శ్రీనులు వుండగా, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుల్లయ్య, దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు ఉన్నారు.

తిరుపతిరావుకు నివాళి

తిరుపతిరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

మణుగూరుటౌన్, మార్చి 31: డాక్టర్ పల్నాటి తిరుపతిరావు మరణించినా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆదివారం పట్టణంలోని కిన్నెర కల్యాణ మండపంలో జరిగిన తిరుపతిరావు సంస్మరణసభలో ఆయన మాట్లాడారు. గత 40 ఏళ్లుగా ఎంతో మందికి ఉచితంగా వైద్యం చేసిన గొప్ప వ్యక్తి తిరుపతిరావు అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, సీపీఐ నాయకులు మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, ఆర్ లక్ష్మీనారాయణ, దుర్గాల సుధాకర్, ఎడారి రమేశ్, ఎంపీటీసీ కామిశెట్టి రామారావు పాల్గొన్నారు.

డాక్టర్ జయగోపాల్‌కు నివాళి

కొత్తగూడెం టౌన్, మార్చి 31: స్థానిక టీచర్స్ భవన్‌లో ఆదివారం సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఏరువాక సాంస్కృతిక సభ జరిగింది. మానవ హక్కుల నేత, ఆధునిక ఫెరియార్ డాక్టర్ జయగోపాల్‌కు ఈ సభ నివాళి అర్పించింది. ఫెడరేషన్ సమన్వయకర్త చార్వాక, ఆయా రంగాల ప్రముఖులు జంపాల విశ్వనాథం, పురుషోత్తం, మల్లెల రామనాథం, తాండ్ర వెంకటేశ్వర్లు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సైదులును పరామర్శించిన ఎమ్మెల్యేకోరం

సైదులును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు రూరల్, మార్చి 31: కాంగ్రెస్ నాయకుడు పులి సైదులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. అదివారం మండలంలోని సంజయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న పులిసైదులు గృహనికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఎంపీటీసీలు పూనెం సురేందర్, దొడ్డ డానియేల్ ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందచేస్తున్న దాత

దమ్మపేట, మార్చి 31 : ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి ఓ దాత రూ.5 వేలు ఆర్థిక సాయం అందచేశారు. దమ్మపేటకు చెందిన దాగం రామాచారికి మతిస్థిమితం లేని భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రామాచారి కూలీకి వెళ్తేనే కుటుంబ పోషణ జరుగుతుంది. విషయం తెలుసుకున్న పాల్వంచకు చెందిన అంజి చారి రూ.ఐదు వేలు ఆర్థిక సాయం అందచేశారు.

గిరిజనులకు పూలసాగుపై అవగాహన

దమ్మపేట, మార్చి 31: పూలసాగుపై పూచికుంట ఆదివాసీ గిరిజనులకు ఆదివారం డా.కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం, భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలు సంయుక్తంగా అవగాహన కల్పించాయి. సీజనల్‌గా వివిధ రకాల పూలను సాగు చేయాలని, సాంకేతిక సలహా, సూచనలు అందచేస్తామని ప్రధాన శాస్త్రవేత్త డా.లక్ష్మీనారాయణ తెలిపారు. అనంతరం రూ.వెయ్యి విలువైన విత్తనాలు, జీవన ఎరువులు, పూల సాగు వివరాలున్న పుస్తకాలను రైతులకు అందచేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.ప్రణీత్‌కుమార్, డా.విజయ క్రిష్ణ, హెచ్ఓ సందీప్, ఏఈఓ రవీంద్ర పాల్గొన్నారు.

జేసీబీ సీజ్

అశ్వారావుపేట, మార్చి 31 : అక్రమ మట్టి తవ్వకాలపై రెవెన్యూ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆసుపాక సమీపంలో కొందరు వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వుతున్నారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ పి.కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో సిబ్బంది దాడి చేశారు. ట్రాక్టర్ల డ్రైవర్లు ట్రాక్టర్లతో పారిపోగా సంఘటనా స్థలంలో ఉన్న జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన జేసీబీని వినాయకపురం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలించి సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ పుష్పార్చన

కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, మార్చి 31: భద్రాచలం సీ తారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. ఉదయం అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం, స్వామివారికి నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే వెంకట్రావుకు వినతి పత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

భద్రాచలం, మార్చి 31: పట్టణంలోని జగదీశ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని, త్వరలో కాలనీని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్, అయినాల రామకృష్ణ, కాలనీ వాసులు లక్ష్మణ్‌రెడ్డి, కరీం, మహిళలు పాల్గొన్నారు.

పర్ణశాల రామున్ని దర్శించుకున్న మంత్రి పొంగులేటి సీసీ

పర్ణశాల రామయ్య సన్నిధిలో సీసీ రాఘవేందర్‌రావు దంపతులు

పర్ణశాల, మార్చి 31: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల రామయ్యను ఆదివారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సీసీ రాఘవేందర్‌రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంచవటి నారచీరెల ప్రాంతం, గోదావరి తీర ప్రాంతాన్ని సందర్శించి ఆలయ చరిత్రను అడిగి తెలుసున్నారు. ఆయన వెంట ఆలయ అధికారులు, అర్చకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక, మార్చి 31: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సారపాకలోని బ్రిలియంట్ విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కార్యక్రమంలో లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, నెహ్రూ కప్ ఫౌండర్ వెంకట బాలయోగి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు వైద్యసేవలు అందించడమే లక్ష్యం

పేర్లు నమోదు చేయించుకుంటున్న గ్రామస్తులు

పినపాక, మార్చి 31: వైద్యం వ్యాపారంగా మారిన నేటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ఏజెన్సీ గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కిమ్స్ ఆస్పత్రి నిర్వాహకులు చేవా శివరామకృష్ణ, బాబురెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కురం రవి అన్నారు. ఆదివారం కిమ్స్ ఆస్పత్రి భద్రాచలం ఆధ్వర్యంలో మండలంలోని ఏడూళ్లబయ్యారం గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 500మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరంలో డాక్టర్ కిరణ్‌కుమార్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ ప్రసాద్‌రాజు, డాక్టర్ గోళ్ల అనూష, సిబ్బంది వెంకటేశ్, వెంకటేశ్వరరావు, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'న్యూ ఇందిరాప్రియదర్శిని' వార్షికోత్సవం

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

పాల్వంచ, మార్చి 31: పట్టణంలోని న్య